# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న.. వార్త



**కర్నూలు సిటీ,జనవరి.01, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత 25 సంవత్సరాల నుండి వార్త దినపత్రిక నిరంతరంగా పోరాడుతుందని కర్నూల్ ఎంపీ బస్తిపాడు నాగరాజు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా, జాతీయ తెలుగు దినపత్రిక వార్త దినపత్రిక క్యాలెండర్ 2026 ఆవిష్కరణ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, తెలుగు పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న జాతీయ తెలుగు దినపత్రిక వార్త సంచలన వార్తలతో ముందు ఉంటుందని ఆయన అన్నారు. కర్నూల్ పార్లమెంట్ పరిధిలో వార్త పత్రిక ద్వారా ప్రజా సమస్యలు తెలిపితే వాటి పరిష్కారికి ముందు ఉంటానని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా కర్నూల్ ఎడిషన్ వార్త బ్రాంచ్ మేనేజర్ గుడిసె శివన్నఎంపీ తో మాట్లాడుతూ, జిల్లాలో కొన్ని మండలాల పోలీస్ స్టేషన్ల పరిదిలో,రైతులకు వారి పొలాలకు సంబం దించిన సమస్యల పరిష్కారం లో అన్యాయం జరుగుతోందని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎంపీ బదులిస్తూ, అలాంటి సమస్యలుంటే,బాధితుల తరుపున, జిల్లా ఎస్పీ గారితో మాట్లాడి వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారులు కూడా ప్రజలకు సహకరిస్తారని ఎంపీ తెలిపారు. ఎక్కడో ఒకటీ రెండు చోట్ల జరుగుతుంటే జిల్లా ఎస్పీ గారిని కలిసి పరిష్కరిద్దామని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తో పాటు వార్త ఎడిషన్ బ్రాంచ్ మేనేజర్ గుడిసె శివన్న, జిల్లా బ్యూరో దేవేంద్రప్ప, కర్నూల్ విలేఖరి శ్రీనివాస్ గౌడ్, కర్నూల్ సిటీ విలేఖరి అక్బర్ భాష తో పాటు,కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, ఎం.డి.హళ్లి సర్పంచ్ సుధాకర్, రేమట శేఖర్,శివలింగం తదితరులు పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

2 జనవరి 2026 శుక్రవారం పేజీలు 4


## తుడుములదిన్నె..
# గ్రామంలో విషాదం..!

: తండ్రి చేతిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు

: అనారోగ్యంతో భార్య మృతి.. బ్రతకలేక పిల్లలతో సహా భర్త ఆత్మహత్య

: నూతన సంవత్సరం రోజున విషాదం కన్నీరు మున్నేరైనా కాలనీవాసులు





**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని తుడుములదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సురేంద్ర.. మహేశ్వరి అనే దంపతులకు ముగ్గురి సంతానం.. మహేశ్వరి గత ఆరు నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ.. ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. దీంతో భర్త సురేంద్రకు ముగ్గురు పిల్లలను పోషించుకోలేక.. తలకు మించిన భారం కావడంతో.. వారిలాలన.. పాలన చూసుకోవాల్సిన వయసు లో.. గోరుముద్ద లకు బదులుగా.. కాలకూట విషయాన్ని.. కూల్ డ్రింకులో కలిపి తాపించిప సంఘటన తుడుములదిన్నె గ్రామంలో కలకలం రేపింది.. గ్రామంలో అందరూ నూతన సంవత్సరం జరుపుకుంటున్న సంతోషంలో ఉన్న తరుణంలో.. ఈ విషాద ఘటన తెలుసుకుని చెల్లించి పోయారు. కూల్ డ్రింక్ లో విషయాన్ని.. తన పిల్లలైనా కావ్యశ్రీ,(7) జ్ఞానేశ్వరి (4) సూర్యగగన్ (1) ఇచ్చి తాను కూడా ఆ విషయాన్ని తాగి తనువు చాలించారు. నూతన సంవత్సరము రోజున ఒకే కుటుంబములో నలుగురు ఆత్మహత్య చేసుకోవడం..జిల్లాలో పెద్ద చర్చనీయాంశము అయింది విషము తెలిసిన వెంటనే ఉయ్యాలవాడ యస్ఐ రామిరెడ్డి సంఘటన స్థలమునక ఎచేరుకుని పరిస్థితిని సమీక్షించి కేసు నమోదు చేశారు.

# చైర్‌పర్సన్ కార్యాలయమే.. వైసీపీ బేరాల అడ్డా..!

- ఆదోనిలో 52 పోస్టుల వెనుక భారీ కుట్ర..!
- వైసిపి కౌన్సిలర్లు అధికారులు లాలుచి...
- టిడిపి కౌన్సిల్ కొలువు తీరాకే 52 పోస్టులకు స్వీకారం..! ?



**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ, ఆదోని మున్సిపాలిటీలో మాత్రం వైకాపా కౌన్సిలర్ల అరాచకాలు ఆగడం లేదు. అటు అధికారులు, ఇటు కొందరు కౌన్సిలర్లు చేతులు కలిపి ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను బహిరంగంగా వేలం వేస్తున్న తీరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న 52 పోస్టులను భర్తీ చేసేందుకు కౌన్సిల్ తీర్మానం చేసిన నాటి నుండి, అక్కడ పైసల వేట మొదలైంది.**

**ఆదోని క్రైమ్ జనవరి 1 ప్రభాతవార్త:** మున్సిపల్ అధికారుల పేరుతో పాటు పలువురు వైకాపా నేతలు ఒక్కో పోస్టుకు రెండున్నర లక్షల నుండి మూడు లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సుమారు కోటి 30 లక్షల రూపాయల మేర ఈ ఉద్యోగాల విక్రయం జరిగినట్లు సమాచారం. తమ మాట వినని పాత చైర్‌పర్సన్‌ను పక్కన పెట్టి, తమకు అనుకూలంగా ఉండే వారిని పీఠంపై కూర్చోబెట్టుకున్న ఈ కౌన్సిలర్లు, ఇప్పుడు మున్సిపల్ కార్యాలయాన్నే తమ వ్యాపార అడ్డాగా మార్చుకున్నారు. చదువుకున్న చదువుకు ఏదో ఒక చిన్న ఉద్యోగం దొరక్కపోతుందా అని ఎదురుచూస్తున్న నిరుద్యోగుల బలహీనతను వీరు సొమ్ము చేసుకుంటున్నారు. "డబ్బులిస్తేనే ఉద్యోగం కన్ఫామ్" అని నేరుగా చైర్‌పర్సన్ ఛాంబర్‌లోనే బేరసారాలు సాగిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ రెడ్డి పరాజయానికి ఇటువంటి నాయకుల అవినీతి పనులే కారణమని సాక్షాత్తూ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పార్టీకి చెడ్డపేరు తెచ్చే వారిని వదిలిపెట్టనని మాజీ ఎమ్మెల్యే చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఈ అక్రమ వసూళ్ల పర్వం ఆగడం లేదు. ఇప్పటికైనా పార్టీ పెద్దలు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ ఔట్ సోర్సింగ్ కుంభకోణంపై విచారణ జరిపి, నిరుద్యోగుల నుంచి దోచుకున్న సొమ్మును తిరిగి ఇప్పించాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, లేదా త్వరలో పోలీస్ స్టేషన్ను ఆశ్రయిస్తామని బాధితులు తెలిపారు

## వార్త దినపత్రిక కేలండర్ ఆవిష్కరించిన.. శ్రీ మఠం పీఠాధిపతులు



**మంత్రాలయం టౌన్ జనవరి 1, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం తిరుమల తర్వాత రెండో తిరుమల గా భావించిన భక్తుల కోరికలు తీర్చే ఇలవేలుపుగా వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు వార్త దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు నీతికి నిజాయితీకి నిలువు టద్దం వార్త దినపత్రిక అని వారు కొనియాడారు, అంతేకాకుండా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీ దృశ్య, భక్తుల వ్యవస్థ దృశ్య నిజాన్ని నిర్భయంగా వ్రాస్తూ మా దృష్టికి చేస్తున్న వార్త దినపత్రిక అభినందనలని స్వామివారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ శ్రీనివాస్ ఆచార్, వెంకట్ జోషి, శ్రీపతి, ఐపీ నరసింహామూర్తి, ఇంజనీర్ సురేష్, అనంత స్వామి తంబి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీఐజీ ప్రవీణ్ ను కలిసిన.. డీఐజీ పాటిల్

: జిల్లా జడ్జి,కర్నూలు రేంజ్ డీఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన డీఐజీపాటిల్





**కర్నూలు, జనవరి 1, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించిన విక్రాంత్ పాటిల్ డీఐజీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన గురువారం జిల్లా జడ్జి కబర్ది, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డీఐజీగా పదోన్నతి పొందిన విక్రాంత్ పాటిల్‌కు జిల్లా జడ్జి, కర్నూలు రేంజ్ డీఐజీ అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డీఐజీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్‌తో కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమలను తలపించిన.. మంత్రాలయం

: దర్శనానికి పోటెత్తిన లక్షల్లో భక్తజనం

**మంత్రాలయం టౌన్ జనవరి 1, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రాన్ని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై వివిధ రాష్ట్రాల నుండి భక్తులు లక్షల్లో తరలి గురువారం రావడంతో తిరుమలను తలపించేలా మంత్రాలయం భక్తజన సందోహం, స్వామివారి దర్శనార్థం గంటల వ్యవధి వేచి ఉన్న భక్తులకు నిరంతరం స్వామి వారి అలాగే కొనసాగిస్తూ శ్రీ మఠం అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం నుండి స్వామివారికి వేద పండితులు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్రుల మూల బృందావనానికి తులసి అర్చన అష్టోదకం సుప్రభాత సేవలతో మొదలై వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు మూల బృందావనానికి నిర్వహించారు. అనంతరం విచ్చేసే భక్తులకు క్యూ లైన్ ల ద్వారా దర్శనాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఎన్నడూ కని విని ఎరుగను వీధిలో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ మఠం అధికారులు నిత్యా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతులు భక్తులకు ఫలమద్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. అదేవిధంగా స్వామివారి స్వర్ణలతోత్సవం పల్లకిోత్సవం ఊంజల సేవ తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు అశేష భక్తులు నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్ ఎస్ కె శ్రీనివాసా చార్, వెంకట్ జోషి, శ్రీపతి, ఐ పి, నరసింహామూర్తి, వ్యాసరాజ చార్, అనంత స్వామి తంబి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి.. సమిష్టి కృషి

: జిల్లా ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది



**కర్నూలు, జనవరి 01, ప్రభాతవార్త :** 2026 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులకు పిలుపునిచ్చారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి కోసం అధికారులు అందరూ సమన్వయంతో, నూతనోత్సాహంతో పని చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు. అలాగే జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌ను జిల్లా అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరంలో సంబరాలలో మాజీ మంత్రి బుగ్గన



**డోను రూరల్ జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకల్లో డోను మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అతి ఉత్సాహంతో మాజీమంత్రి బుగ్గను కలిసి సంబరాలు చేసుకున్నారు డోను ప్యాపిలి మండలాలు నాయకులకు రెండు రోజుల ముందుగానే పూలదండలో బోకేలు ఇవ్వకూడదని కేవలం పెన్ను నోటుబుక్కుతో నాయకులకు కార్యకర్తలకు ఆదేశించడంతో ప్రతి కార్యకర్త పెన్ను బుక్కు తీసుకొని వచ్చి మాజీ మంత్రిబుగ్గను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో ఉరుకులేస్తూ తమ నేత బుగ్గను కలిసి ఆనందమును పంచుకున్నారు ఈ ఆనందం మరో మూడు నెలలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవిధంగా చూపిస్తారు చూడాలి మరి వచ్చిన ప్రతి కార్యకర్తకు మాజీ మంత్రి బుగ్గన భరోసా ఇస్తున్నాడు వచ్చిన కార్యకర్తలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ రేగటి రాజశేఖర్ రెడ్డి మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాములు జడ్పిటిసి బద్దల రాజకుమార్ పరివేక్షణలో వచ్చిన నాయకులకు ఏర్పాట్లు చేశారు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం పెన్ను నోట్ బుక్కులు అది ఏర్పాటు చేసుకొని డోను బేతంచెర్ల ప్యాపిలి మండలాల్లోని విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మాజీ మంత్రి బుగ్గన తెలిపారు అంత క ముందు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జర దొడ్డి సుధాకర్ వచ్చి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోను ప్యాపిలి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నంద్యాల జిల్లా అభివృద్ధికి.. సమిష్టి కృషి..!



**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధిః** నూతన సంవత్సరం 2026లో నంద్యాల జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులందరిని అప్యాయంగా పలకరిస్తు తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,



పారదర్శకత, పరిపాలన, సమర్థవంతమైన సేవల అందింపు దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, మహిళలు, బలహీనవర్గాలు, వృద్దులు దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల లబ్ది నేరుగా అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రెవిన్యూ పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సత్వర సేవలు అందించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం రెవిన్యూ రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల పరిరక్షణ, పెన్షన్లు, గృహనిర్మాణం, ఉపాధి కల్పన వంటి అంశాలలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి పునాది అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి ప్రజలతో సానుకూలంగా మెలిగి సమస్యలను మానవీయకోణంలో పరిష్కరించే దృక్పదం కలిగి ఉండాలని హితవు పలికారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరు కలిసికట్టుగా పనిచేస్తే నంద్యాల జిల్లాను అన్నిరంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని జిల్లా కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం నంద్యాల జిల్లాకు సుభిక్షం, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కలిగిన సంవత్సరంగా నిలవాలని అకాంక్షించారు.

## నిధులు మంజూరు అయినా..మరమ్మత్తులకు నోచుకోని రోడ్డు..!



**తుగ్గలి,జనవరి 1,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామం నుండి మదనాంతపురం బస్‌స్టాప్ వరకు బెంగుళూరు- మంత్రాలయం ప్రధాన రహదారికి రోడ్డు మరమ్మత్తులు చేపట్టేం దుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అయితే ఈ రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభి ంచేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యామ్‌కుమార్ డిసెంబరు 15న భూమి పూజ చేయడం జరిగింది. అయితే ఎమ్మెల్యే రోడ్డు మరమ్మత్తు పనులను భూమిపూజ చేసి సుమారు రెండు వారాలు కావస్తున్న నేటికి పనులు ప్రారంభం కాలేదు. దీంతో రోడ్డు మరమ్మత్తు పనులు ఆలస్యం కావడానికి సంభంధిత అధికారుల నిర్లక్ష్యమా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా.. తెలియదు కానీ రోడ్డు మరమ్మత్తు పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదని ప్రయాణికులు, స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పనులు ప్రారంభానికి నోచుకోక పోవడంతో దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలే దనే చందంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో.. వ్యక్తి మృతి



**ఆదోని జనవరి 01 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో నాయక్ ఈరన్న అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని కపటి గ్రామానికి చెందిన నాయక్ ఈరన్న (38) నాగలాపురం బస్ స్టాప్ సమీపంలోని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి ఈరన్న అనే వ్యక్తి అక్కడికక్కడ మృతి చెందినట్లు సమాచారం వీరేష్ అనే వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రాధమ్మకు ముగ్గురు ఆడపిల్లల సంతానం కలదు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# వెల్దుర్తి మండలంలో ఘనంగా నూతనసంవత్సర వేడుకలు



**వెల్దుర్తి, జనవరి 1, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో చిన్నారులను మొదలుకొని వృద్దుల దాకా నూతనసంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పత్తికొండ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిని చెరుకులపాడు గ్రామంలోని ఆమె స్వగృహంలో వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల నాయకులు, మైనారిటీ నాయకులు కలిసి గజమాలలు వేసి, పూలబోకెలను అందించి, నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపి మిఠాయిలు అందజేశారు. వైకాపా రాష్ట్రకార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డిని, క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డిని సైతం వైకాపా శ్రేణులు కలిసి పూలబోకెలు అందించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తన భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలకు అనుగుణంగా తాను పదవిలో ఉన్న సమయంలో నిరుపేదలకు అన్ని రకాల మౌలికవసతులు కల్పించానన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధి చేసి చూపించామన్నారు. తనను కలిసిన వారందరికి పత్తికొండ నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధితో పాటు శాంతిని కోరుకునే వారికే మరోసారి ప్రజలు పట్టం కట్టాలన్నారు. యల్.నగరంలో మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డిని, వైకాపా యువనాయకులు, పత్తికొండ నియోజవకవర్గ వైకాపా యూత్ ప్రెసిడెర్ నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డిని వారి అభిమానులు, గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలుసుకొని పూలమాల వేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుల చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో అల్లుగుండు శ్రీరాంరెడ్డి, పత్తికొండ వైకాపా యూత్ విభాగం అధ్యక్షులు ఎస్.బోయిన పల్లి నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, మైనారిటీ నాయకులు జి.యస్.ఆరిఫ్, మండల వైకాపా యూత్ ప్రెసిడెంట్ విక్రమసింహారెడ్డి, చక్రపాణిరెడ్డి, హఫీజ్, బాగాని మాలిక్‌బాష పాల్గొన్నారు.

**-- ప్రముఖులు, వైకాపా ముఖ్య నాయకులను కలిసిన వైకాపా శ్రేణులు..**

వెల్దుర్తి పట్టణంలో గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామిరెడ్డి, బ్రహ్మగుండం మాజీ ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డిని వారి అభిమానులు కలిసి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డిని వైకాపా కార్యాలయంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులు అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్, రాజు, దేవరాజు, హఫీజ్, బాలాజి, మధు, సిద్దు, మౌలాలి, యేసు, రహిమాన్‌లు కలిసి కేక్ కట్‌చేయించి పూలమాలలు వేసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.

**-- బొమ్మిరెడ్డిపల్లిలో నూతనసంవత్సర వేడుకల్లో చిన్నారులు...**

మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడును మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కలిసి పూలమాలలు, పూలబోకెలు అందించి కేక్ కట్ చేయించారు. వారు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు సైతం ఆయన వద్దకు వెళ్లి చాక్లెట్లు ఇచ్చి మరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, సొసైటీ ఉపాధ్యక్షులు కోదండపాణి, పాల్గొన్నారు.

**-- బొమ్మనశివశంకర్‌రెడ్డి తెదేపా కార్యాలయంలో నూతనసంవత్సర వేడుకలు..**

కీర్తిశేషులు బొమ్మనశివశంకర్‌రెడ్డి తెదేపా కార్యాలయంలో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిని మండలంలోని అన్ని గ్రామాల తెదేపానాయకులు, కార్యకర్తలు, వారి అభిమానులు కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్‌చేయించి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామక్రిష్ణఆచారి, రామచంద్రనాయుడు, చిన్న గోపాల్‌గౌడ్, నారాయణ, రత్నాపల్లి ప్రసాద్, బజారు, రాఘవేంద్ర, బాబురావు, రాంబాబు పాల్గొన్నారు.

**--మాజీ ఎంపిపి దంపతులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..**

పట్టణంలోని మాజీ ఎంపిపి స్వగృహంలో పార్టీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌గౌడ్, మాజీ జడ్పీటిసి పుష్పావతి దంపతులను అధికారులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వారి అభిమానులు ఇంట్లో గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వీరభద్రుడు, జయరాముడు, మాజీ జడ్పీటిసి ఐజయ్య, పూలరాముడు, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, ఆనంద్‌యాదవ్, గిడ్డయ్య, హరి, రంగస్వామి, రాజేష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

**-- ఎస్.బోయినపల్లిలో ఘనంగా నూతనసంవత్సర వేడుకలు...**

మండలంలోని యస్.బోయినపల్లిలో గ్రామపెద్దలు, తెదేపా సీనియర్ నాయకులు నర్సింగ్ కాంతారెడ్డిని, ఆయన కుమారుడు డాక్టర్‌ను బోయినపల్లి, నర్సాపురం, రామళ్లకోట గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి, పెద్దకేక్‌ను వారితో కట్‌చేయించి పంచి పెట్టారు. ఈ సందర్భంగా కాంతారెడ్డి తన స్వగృహంలో అల్పాహారం ఏర్పాటుచేశారు. చిన్నారులు సైతం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా యల్.నగరంలో తెదేపా నాయకులు దేశాయి విజయ్‌మోహన్‌రెడ్డి, మహీధర్‌రెడ్డిని వారి అభిమానులు పూలమాలలు వేసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# 2026 లక్ష్యాల సాధన సంవత్సరంగా నిలవాలి

**- క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు**



**కర్నూలు విద్య, జనవరి 1, ప్రభాతవార్తః**

2026 సంవత్సరం ప్రతిఒక్కరి జీవితంలో లక్ష్యాల సాధన సంవత్సరంగా మిగలాలని క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జ్ వీసీ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేడుకలను సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాల అడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి క్లస్టర్‌యూనివర్శిటి రిజిస్ట్రార్ జి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ కేక్ కట్ చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ యూనివర్శిటి అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తు వ్యూహాలను 12 బి ప్రణాళికను వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం వల్ల భవిష్యత్తులో ఉన్నత విద్యాలయంగా వెలుగోందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు అనుబంధ కళాశాల ప్రిన్సిపాళ్లు, ఫ్యాకల్టీ సభ్యులకు, బోధనేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటరెడ్డి, డీన్‌లు డా.నాగరాజుశెట్టి, డాక్టర్ అక్తర్ బాను, డాక్టర్ మహమ్మద్ వాహిజ్, ఓఎస్డీ డా.ఎస్ ఎం బాష, క్లస్టర్‌యూనివర్శిటి మూడు కళాశాలల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షన అందరి బాధ్యత

**- ఎఫ్‌డి విజయ్‌కుమార్**



**మహానంది, జనవరి 1, ప్రభాతవార్తః** అడవులను రక్షించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని నాగార్జునసాగర్ అభయారణ్య ఫీల్డ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మహానందిలో అటవీ పర్యావరణ కేంద్రాన్ని ఫీల్డ్ డైరెక్టర్ పునః ప్రారంభించారు. గతంలో స్థానికులతో పాటు మహానందికి వచ్చే భక్తులకు అడవులపై అడవి జంతువులపై అవగాహన కల్పించేవిధంగా రూపొందించిన చిత్రీకరణల ఏర్పాటు చేశారు. అయితే నిధుల కొరత వల్ల గత కొన్నిసంవత్సరాలుగా మూతపడింది. విషయం తెలుసుకున్న ఆయన ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవతో పునఃప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమలలో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు తెలిపారు. త్వరలో పులుల లెక్కింపు ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరత ఉందని, ఆయుదాలపై శిక్షణ ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఫారెస్టు అధికారి అనురాగ్ మీనా, నంద్యాల చలమ రేంజ్ అధికారులు నాజిర్ ఝా, ఉదయ్ దీప్, మహానంది డిఆర్ఓ హైమావతి పాల్గొన్నారు.

# చింతలాయపల్లెలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కొలిమిగుండ్ల, జనవరి 1, ప్రభాతవార్తః** మండల పరిధిలోని చింతలాయపల్లె గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు అంబటి జయలక్ష్మీరెడ్డి మరియు ఆయన కుమారుడైన కొలిమిగుండ్ల సింగిల్ విండో అధ్యక్షుడు అంబటి వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబటి జయలక్ష్మీరెడ్డి, అంబటి వివేకానందరెడ్డిల ఆహ్వానం మేరకు కొలిమిగుండ్ల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటి ఎంపీడివో వీరు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని అనంతరం ఒకరికొకరు శుభాకంక్షాలు తెలుపుకొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలి

**- మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, జనవరి 01, ప్రభాతవార్త;** 2026 నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు కలిసి రావాలని, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆకాంక్షించారు. గురువారం మండలంలోని మాధవరంలోని పార్టీ కార్యాలయానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, వారి సోదరులు రఘునాథ్‌రెడ్డి, ఎన్.రామకృష్ణారెడ్డి, తనయులు రాకేష్‌రెడ్డి, రాజారెడ్డిలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం పండగ వాతావరణాన్ని తలపించింది. పెన్నులు, బుక్కులు, బ్యాగులు, పండ్లు, స్వీట్ బాక్సులు వంటి ఆత్మీయ కానుకలతో పాటు పూలమాలలు, భారీ గజమాలలు, భారీ కేకు కటింగ్‌లు చేశారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తమకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పార్టీ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది.

# మండలంలో సందడి వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు



**రుద్రవరం, జనవరి 1, ప్రభాతవార్తః** మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను సందడి వాతావరణంలో నిర్వహించుకున్నారు. ప్రజలందరు 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కోటీ ఆశలతో కొత్త వెలుగులతో 2026 నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. మండలంలోని గ్రామాలన్నింటిలో బుధవారం అర్థరాత్రి నుండే సందడివాతావరణం నెలకొంది. చిన్నపెద్ద తారతమ్యం లేకుండా ప్రజలందరు ఒకరినొకరు కులమాతాలకు అతీతంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు కూడల్లో ఇళ్ళవద్ద కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈవేడుకల్లో చిన్నారులు ప్రత్యేక అకర్షణగా నిలిచారు. చూడముచ్చటగా ముస్తాబై పిల్లలు స్నేహితుల ఇళ్ళకు వెళ్లి చాక్లెట్లు, గ్రీటింగ్స్ పంచకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు తమ సహచర నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది తమ ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వేడుకల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ జయప్ప ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అర్థరాత్రి నుండే గ్రామాల్లో ప్రత్యేక గస్తీ నిర్వహించి వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.

# ఆదోని జిల్లా కోసం ఆదిమానవుడి వేషధారణతో విన్నూత్న నిరసన

**ఆలూరు, జనవరి 1, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదోని జిల్లాగా ప్రకటించాలని కోరుతు సామాజిక కార్యకర్త కమలాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదిమానవుడి వేషధారణతో విన్నూత్న నిరసన తెలిపారు. నిరసన దీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. వీరికి మద్దతుగా ఆలూరు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, భూపేష్, ఎల్లప్ప, దాదబాష, పూల రామాంజనేయులు, బంగారు రామకృష్ణ యాదవ్, హనుమంతు దీక్షలో కూర్చున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఆలూరు ప్రాంత అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాను చేయాలని, ఇది 5 నియోజకవర్గాల ప్రజల అకాంక్షని ఎమ్మేల్యేలు అసెంబ్లీలో గళం విప్పాలని, లేదంటే రాజీనామాలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీక్షలకు ఆదోని జేఏసీ నాయకులు వీరేష్, ఆలూరు సిపిఐ నాయకులు రామాంజినేయులు, బుడగ జంగాల సంఘం నాయకులు సిరివాటి మహేంద్ర, ఏపిధభ్ల్యూజే నాయకులు స్వరూప్, చంద్రబాబు, డానీయేల్, అధ్యాపకులు బాలకృష్ణ సంఘీబావం ప్రకటించారు.



# నేటి నుంచి రీ సర్వే ప్రారంభం

**- తహసీల్దార్ లక్ష్మీనారాయణ**



**హాలహర్వి, జనవరి 01, ప్రభాతవార్త;** మండలంలో శుక్రవారం నుంచి బాపురం, విరుపాపురం, బేవినహాల్ గ్రామాల్లో భూ రీ సర్వే ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సచివాలయ విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రీ సర్వే సమాచారాన్ని రైతులకు సమాచారం అందించాలన్నారు. రీ సర్వే చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రీ సర్వే చేయడం వల్ల భూ సమస్యలు పరిష్కారమవుతాయని సూచించారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు.

# అల్లూరులో కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో 2026 నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య లకు నియోజకవ్గంలోని నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పూల బొకేలు, మొక్కలు అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంభర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నూతన సంవత్సరంలో నియోజకవర్గం అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని, అందరికి ఈ ఏడాది మంచి జరగాలని ఆయన ఆకాక్షించారు. అనంతరం వారు కేక్ కట్ చేసి స్వీట్లను అందజేశారు. నాయకులు, ప్రజలు, అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఉదయం నుండే తరలి రావడంతో గృహా ప్రాంగణం అంత కిక్కిరిసి పోయింది. ఈ కార్యకమంలో ఎంపిడివో సుబ్రమణ్యం శర్మ, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి, సిడిపివో మంగవల్లి, సూపర్‌వైజర్లు, ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, సి.ఐ.లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, ఎస్సైలు, డాక్టర్ల బృందం, ఉపాధ్యా బృందం, వివిధ మండలాల నుండి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్టు

**నందికొట్కూరు, జనవరి 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామము సమీపంలో ఉన్న కంపచెట్లలో గురువారం నలుగురు వ్యక్తులు అందర్ బహార్ అను పేకాట ఆడుతుండగా దాడి ఏసి వారిని అరెస్టు చేసినట్లుగా బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంత తెలిపారు. గురువారం జరిగిన ఈ దాడిలో వారి నుండి రూ.1850 నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# అనుమానాస్పదంగా యువకుడు మృతి

**వెలుగోడు, జనవరి 1, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రేగడగూడూరు.అలగనూరు గ్రామాల మధ్య జూపాడుబంగ్లా మండలం 80.బన్నూరు గ్రామానికి చెందిన అర్షపోగు అశోకరత్నం (21) అనే యువకుడు అనుమానస్పదంగా మృతి చెందాడు, ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు అర్షపోగు అశోకరత్నం నందికొట్కూరులోని ఐటిఐ కాలలేలో ధ్వితీయ సంవత్సరం చదువుతున్నాడని, నూతన సంవత్సరం సంధర్భంగా తన అమ్మమ్మ ఊరు అయిన గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు తన మోటారు సైకిల్‌పై వచ్చాడని, రాత్రిఇ 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళిన అశోకరత్నం శవమై పడి ఉన్నాడని మృతుడి తల్లి అరర్షపోగు రాధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెలుగోడు పోలీసు స్టేషన్ నందు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజాసేవలోనే నాజీవితం

**- తెదేపా నాయకులు మధూసూధన్‌రెడ్డి**



**బండిఆత్మకూరు, జనవరి 1, ప్రభాతవార్తః** ప్రజాసేవలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతానని పార్టీ లక్ష్యం నేరవేర్చడమే తన బాధ్యతని ఏ కోడూరు తెదేపా నాయకుడు మధుసూధన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు నూతన సంవత్సరం సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కోడూరు గ్రామ అభివృద్దే తన లక్ష్యమని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తానని తెలిపారు. ఇప్పటికే గత రెండు మూడు సంవత్సరాల నుండి గ్రామాల్లో ఏవరికి ఏ అపద వచ్చిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తు గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తన జీవితకాలం తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే పాటుపడతానని ఆయన తెలిపారు.

# వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- భారీగా తరలి వచ్చిన తెలుగు తమ్ముళ్ళు**



**పత్తికొండ, జనవరి 1, ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ వసతి గృహంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి తెలుగు తమ్ముళ్ళు భారీగా తరలి వచ్చారు. ముందుగా వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ కేక్ కట్ చేసి సంభరాలు చేశారు. వారికి నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు నూతన సంవత్సరంలో అందరి సమాకారంతో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్ వెంకటేష్, వైస్ ఛైర్మన్ రంగడు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ కురువ జయరాం, మాజీ జడ్పీటిసి మీనాక్షినాయుడు, సొసైటి ఛైర్మన్లు విష్ణువర్ధన్‌రెడ్డి, కొండా రామాంజనేయులు, ప్రకాష్, ఈరన్న, రత్నమ్మ, రాజశేఖర్‌గౌడ్, ఆలూరు బ్రాంచ్ కెనాల్ డి.సి. అధ్యక్షులు నగరడోణ కిష్టప్ప, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ వీరనాగప్ప, మండల టిడిపి కన్వీనర్లు విజయ్‌బాస్కర్ గౌడ్, శీనప్ప, పురుషోత్తం, తిప్పయ్య, శ్రీధర్, డా.వైకుంఠసాయి, దినేష్, కృష్ణయాదవ్, ఏరూర్ మహేష్, మారుతి సంజన్న, ఈరన్న, శీను, మేకల రంగనాథ్, సతీష్, వెంకటేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నందికొట్కూరు, జనవరి 1, ప్రభాతవార్త :** పట్టణంలోని వైఎస్సార్సీపి కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ డాక్టర్.దారా సుధీర్ పాల్గొని కేక్ కట్ చేసి సంభరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నూతన సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని, ప్రజా సమస్యలపై వైసిపి పోరాడుతుందని నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా పార్టీ కోసం పని చేయాలని ఆయన సూచించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావడంతో పార్టీ కార్యాలయం కిక్కిరిసి పోయింది. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. వైసిపి పట్టణ కార్యదర్శి మన్సూర్ అహ్మెద్, కౌన్సిలర్ ఆలూరి కృష్ణ, కోకిల రమణారెడ్డి, జబ్బారుమియ్య, గోవిందురెడ్డి, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కోతలు

**మంత్రాలయం, జనవరి 01, ప్రభాతవార్త;**

ఎమ్మిగనూరు నుంచి మాదవరం 132 కేవీ సబ్‌స్టేషన్‌లో 132 కేవీ నూతన ఫీడర్ ఏర్పాటు చేసే నిర్మాణ పనుల్లో భాగంగా ఆ లైన్ కింద ఉన్న 11 కేవీ రచ్చుమర్రి ఫీడర్‌లో విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం ఒక్కరోజు విద్యుత్ సరఫరా సమయ వేళల్లో మార్పులు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ గోవింద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటాయన్నారు. మిగిలిన 3 గంటలు విద్యుత్ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# కర్నాటక టు బండిఆత్మకూరు డీజిల్ దందా

**- ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా డీజిల్ అక్రమ వ్యాపారం**

**- మాముళ్ళ మత్తులో సంబంధిత అధికారులు**



**బండిఆత్మకూరు, జనవరి 1, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలో కర్నాటక డీజిల్ దందా మూడు పువ్వులు ఆరుకాయలు విరాజిల్లుతుంది. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా స్వయంగా గ్రామాలకు వెళ్లి ట్యాంకర్ల సహాయంతో ట్రాక్టర్లకు డీజిల్ సరఫరా చేస్తు ప్రతిరోజు లక్షలాది రూపాయలు అక్రమార్కులు దండుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్లితే కర్నాటక నుండి ప్రతిరోజు ఉదయం నంద్యాలకు 20 వేల లీటర్ల ట్యాంకరు బండిఆత్మకూరు మండలంలోని కొంతమంది అక్రమార్కులు ఏరాప్టు చేసుకున్న ట్యాంకర్లను నింపుకుని స్వయంగా గ్రామాలకు వెళ్లి డీజిల్ సరఫరా చేస్తు వ్యాపారాన్ని యద్దేచ్చగా కొనసాగిస్తున్నారు. పెట్రోల్ బంకులు మాత్రమే డీజిల్, పెట్రోలు నింపుకోవాలి. కానీ నిబంధనలు ఉల్లంఘించి మినీ ట్యాంకర్లను ఏర్పాటుచేసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈఅక్రమ డీజిల్ వ్యాపారంపై సంబంధిత అధికారులకు లక్షలాది రూపాయలు మాముళ్ళు ముట్టుతున్నట్లు విశ్వసనీయ సమచారం. మాముళ్ళు ముడుతున్నాయి కాబట్టే నిబంధనలకు విరుద్దంగా గ్రామాల్లో మినీ ట్యాంకర్లు తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం స్పష్టంగా అర్థమవుతుంది. మినీ ట్యాంకర్లు గ్రామాల్లో పడుతున్న డీజిల్ ఒరిజినలా నకిలీనా తేలాల్సి ఉంది. ఒకవేళ నకిలీ డీజిల్ అయితే ట్రాక్టర్ యజమానులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉంది. బండిఆత్మకూరు మండలంలో మినీ ట్యాంకర్లతో అక్రమ డీజిల్ సరఫరా చేస్తున్న సమాచారం తెలిసినప్పటికి పట్టించుకోకపోవడంపై మండలంలో భారీఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. త్వరలో అనుమతులున్న పెట్రోల్ బంకు యజమానులు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదుచేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అక్రమ డీజిల్ దందాపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారో మాముళ్ళ మత్తులోనే తూగుతారో వేచిచూడాల్సిందే.

# ఆత్మవిశ్వాసం కోల్పోకూడదు.. మనం దేవుని సేవకులం

- ఘనంగా మరియ తల్లి మాతృత్వ పండగ వేడుకలు



**ఆదోనిలీగల్, జనవరి 01, ప్రభాతవార్త;**
మానవులమైన మనం ఆత్మవిశ్వాసం కోల్పోకూడదని, మనం దేవుని సేవకులము అన్న విషయం గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని ఆదోని మండగిరి చర్చి కతోలిక విచారణ గురువు, డీన్ గొడుగునూరు ప్రవీణ్, సెయింట్ ఆంతోనీ వారి పాఠశాల అనాధాశ్రమ సహాయక గురువులు విన్సెంట్‌లు అన్నారు. నూతన సంవత్సర వేడుకలను మండగిరి బాలయేసు దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సర 2026కు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ నూతన సంవవత్సరం మనిషష మార్పులు చెందాల్సిన అవసరం ఉందన్నారు. గత చరిత్రను నెమరు వేసుకుంటూ తప్పిదాలు ఏవైనా ఉన్నట్లు ఉంటే వాటిని సరి చేసుకుని ఈ నూతన సంవత్సరం నూతన హృదయాలతో మానవ జీవితాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవ జన్మ దేవుడిచ్చిన గొప్ప వరమని తెలిపారు. మనం ఈ భూలోకంలో ఉన్నంతకాలం మానవ జన్మను సార్ధకం చేసుకోవాలని, దుర్వినియోగం చేసుకోకూడదన్న విషయాన్ని గుర్తు చేశారు. మరియా తల్లి మాతృత్వ పండగ, నూతన సంవత్సర వేడుకలను కూడా కేకు కట్ చేసి ప్రజలందరికీ పంపిణీ చేశారు. అనంతరం అర్ధరాత్రి బాణసంచా కాల్చి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. మృదయ పరివర్తన, మార్పు తప్పనిసరిగా ప్రతిఒక్కరికి అవసరమన్నారు. దేవుని యెడల భయం, భక్తి ఉండాలని కోరారు. ప్రపంచ మానవాళి అందరి కోసం గురువులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ భూలోకంలో మానవ మనుగడ సజావుగా కొనసాగాలంటే దేవుని యెడల ఆధ్యాత్మికత కలిగి జీవించాల్సిన అవసరం ఉందన్నారు. కన్యస్త్రీలు, క్రైస్తవులు, క్రైస్తవేతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేపల చెరువులో విషం మృత్యువాతన చేపలు



**కోవెలకుంట్ల, జనవరి 1, ప్రభాతవార్త :**
చేపల చెరువులో విషము కలుపడముతో రూ 12లక్షలు విలువ చేసే చేపలు మృత్యువు వాతన పడ్డాయని యజమాని రాంభూపాల్‌రెడ్డి వాపోయారు. కోవెలకుంట్ల మండలంలోని యం.గోవిందిన్నె గ్రామంలో మొదుల్లో రాంభూపాల్‌రెడ్డి తన జీవనాదారము కోసం 10 ఎకరాల్లో చేపల చెరువును ఏర్పాటు చేసుకున్నారు. అయితేగత రాత్రి నూతనసంవత్సరము రోజు గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విషయం కలుపడముతో చేపలు మొత్తం మీతి చెందాయని వాపోయారు ప్రభుత్వం మమ్ములను అదుకోవాలని కోరారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పగిడ్యాల, జనవరి 1, ప్రభాతవార్త :**
పగిడ్యాల మండలంలో 2026 జనవరి 1వతేదీ గురువారం నూతన సంవత్సరవేడుకలు ఘనంగా నిర్వహించారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్, పికె.ప్రాగటూరు, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, పాలమర్రి, లక్ష్మాపురం, పడర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట రైతుపల్లె గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి దుశ్శాలువాలతో సన్మానంచేసి పూలవాలువేసి తమ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, ఎంఎల్ఏ జయసూర్య వారి స్వగ్రామమైన అల్లూరుకి వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కర్నూలులోని వారి స్వగృహంలో పాణ్యం ఎంఎల్ఏ నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి, మాజీ నంద్యాల టిడిపి అధ్యక్షుడు, నందికొట్కూరు టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డిని కలిసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో జడ్పీటిసి శ్రీమతి పుల్యాల దివ్య, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, మన్సూర్‌భాష, ఏఓ నాగేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జడ్పీటిసి శ్రీమతి పుల్యాల దివ్య, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు.

## హరివాణం గ్రామమంతా.. నూతన సంవత్సర వేడుకలకు దూరం

: కొనసాగుతున్న నిరవధిక దీక్షలుశిబిరంలో మాట్లాడుతున్న నాయకుల



**ఆదోని క్రైమ్, జనవరి 1, ప్రభాతవార్త :**
ఆదోని మండలం పరిధిలో పెద్ద హరివాణం గ్రామ ప్రజలంతా నూతన సంవత్సరాలకు వేడుకలకు దూరమయ్యారు. ఎన్నో రోజులుగా పోరాటాలు సాధించుకొని, కొందరు రాజకీయ నాయకుల కుట్రలు కుతంత్రాల వల్ల పెద్దహరివాణం మండలం దక్కకపోవడంతో నూతన సంవత్సర వేడుకలకు దూరం చేసుకున్నారు. గ్రామంలో పిల్లలనుంచి పెద్దల వరకు ఎవరు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోలేదు. మూడవరోజు నిరవధిక నిరాహార దీక్షలో గ్రామస్తులు బింగి పూజారి లక్ష్మన్న,బింగి పూజారి పరమేష్, బింగి పూజారి మల్లికార్జున, జి.గర్జప్ప నిరవధిక దీక్షలకు కూర్చున్నారు. వారికి సంఘీభావంగా పెద్ద హరివనం మండల కమిటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్ర ఆచారి, మెడికల్ నాగరాజ్, కుప్పలదొడ్డి గర్జప్ప, బింగి కర్రెప్ప, రేణుక చారి స్వామి, తిమ్మప్ప, బీ.పీ.వీరేశప్ప, మధు, నాగేంద్ర, నాగరాజు, ఎంకప్ప, రవి, నారాయణ, మరిస్వామి, ఏసప్ప గ్రామస్తులు పాల్గొని నిరవధిక నిరాదీక్షలు ప్రారంభించారు.

## ఆదోని జిల్లా ఏర్పాటు కోసం పోరాటం ఉధృతం చేద్దాం

- ఆదోని జేఏసీ నాయకులు నూర్అహ్మద్




**ఆదోనిటౌన్, జనవరి 01, ప్రభాతవార్త;**
ఆదోని జిల్లా ఏర్పాటు కోసం పోరాటం ఉధృతం చేయాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు నూర్అహ్మద్ అన్నారు. గురువారం ఆయన కౌతాళంలో ఆదోని జిల్లా సాధన ఉద్యమకారులతో చర్చించి కౌతాళంలో కార్యాచరణ ప్రణాళిక రచించాలని సూచించారు. సుగ్గి, వలసలతో మంత్రాలయం నియోజకవర్గంలోని గ్రామాలు ఖాళీ అవుతున్నాయన్నారు. ఆదోని ప్రాంత ప్రజల దుస్థితిని తొలగించేందుకు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు, ఉపాధి అవకాశాలు, జిల్లా ఆసుపత్రి తదితర సౌకర్యాల కల్పన కోసం ఆదోని జిల్లా ఏర్పాటు అత్యవసరమని నూర్ అహ్మద్ అన్నారు. ఐక్యమత్యంతో పోరాడి ఈ సంవత్సరం ఆదని జిల్లాను సాధించుకుంటామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం నాయకులు శేషరెడ్డి, ఖాజా, గ్రామస్తులు, జేఏసీ నాయకులు నరేంద్ర యాదవ్, షకీల్ సద్దాంహుసేన్, కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన టీడీపీ నాయకులు

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**దేవనకొండ, జనవరి 01, ప్రభాతవార్త;**
మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ నివాసంలో గురువారం కప్పట్రాళ్ల బొజ్జమ్మను, మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడిని దేవనకొండ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. శాలువాలు, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మాట్లాడుతూ నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజలకు కలిసి రావాలని, రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ శ్రేణులకు సూచించారు. పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని, కార్యకర్తలు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. అలాగే దేవనకొండలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పత్తికొండలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌ను, ఆలూరులో టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తాం

- నూర్‌బాషా దూదేకుల సంఘం సీనియర్ నాయకుడు కె.పి.పీరన్న



**హోళగుంద, జనవరి 01, ప్రభాతవార్త;**
ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తామని హోళగుంద మండల నూర్‌బాషా దూదేకుల సంఘం సీనియర్ నాయకుడు కె.పి.పీరన్న, మసీదు ముత్తవలి ఎం.పి.హుసేన్‌పీరా, సులేమాన్, కె.పి.హుసేన్‌పీరా, సబ్బుసేని, మాజీ ఎంపీటీసీ వన్నూరుసాబ్, బడేసాబ్, రైమాన్, దూదేకుల సంఘం గౌరవాధ్యక్షులు బి.పి.చినిగిసాబ్, దాదావలి పేర్కొన్నారు. గురువారం వారు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని, అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని ప్రాంతం జిల్లా కేంద్రమైతే మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. 130 కి.మీ. దూరంలో ఉన్న కర్నూలు జిల్లాకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదోని జిల్లా అయ్యేంతవరకు తాము పోరాడుతూనే ఉంటామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు సిద్ధిక, దూదేకుల మండలాధ్యక్షులు టి.పి.సాయిబేష్, మాబాషా, ఎంపీటీసీ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## లివింగ్ మినిస్ట్రీస్ చర్చ్‌కు భీంరెడ్డి విరాళం

- అన్నదానానికి రూ.10 వేలు అందించిన వైసీపీ నేత



**మంత్రాలయం, జనవరి 01, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో ఉన్న లివింగ్ మినిస్ట్రీస్ చర్చ్‌కు వైసీపీ మండలాధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి గురువారం రూ.10 వేలు విరాళం అందజేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరుల అన్నదానానికి ఈ విరాళాన్ని లివింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సామేలు అయ్యవారికి అందించారు. ఈ సందర్భంగా అయ్యవారు భీంరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేసి శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భీంరెడ్డి పేర్కొన్నారు.

## మహానందిలో ఫారెస్టు డైరెక్టర్ పూజలు

**మహానంది, జనవరి 1, ప్రభాతవార్తః**
మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల ఫారెస్టు డైరెక్టర్ విజయకుమార్ పూజలు నిర్వహించారు. గురువారం స్వామిదర్శనానికి వచ్చిన వారికి స్థానిక డిప్యూటి రేంజ్ అధికారి హైమావతి స్వాగతం పలికారు. అనంతరం కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం కళ్యాణమండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని వేదమంత్రోచ్చరణ మధ్య దేవస్థానం సూపరింటెండెంట్ శశిదర్‌రెడ్డి కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట రేంజ్ అధికారులు నాజిర్ ఝూ, ఉదయ్ దీప్, తదితరులు వున్నారు.



## జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గద్వాల రవినాయుడు



**గోనెగండ్ల, జనవరి 1, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా కిసాన్ మోర్చా తరపున గోనెగండ్ల మండలానికి చెందిన గద్వాల రవినాయుడు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తెలియజేశారన్నారు.ఈ సందర్భంగా గద్వాల రవినాయుడు మాట్లాడుతూ రైతుల సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.అలాగే జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అంజనమ్మపై చర్యలు తీసుకోవాలని వినతి



**ఆదోనిటౌన్, జనవరి 01, ప్రభాతవార్త;**
టీడీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అంజనమ్మపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదోని మున్సిపాలిటీ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, 2వ వార్డు కౌన్సిలర్ ఎ.వి.సురేష్, 18వ వార్డు కౌన్సిలర్ చిన్న, 31వ వార్డు కౌన్సిలర్ పద్మావతమ్మ అన్నారు. ఈ మేరకు గురువారం టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మను కలిసి వారు వినతి పత్రం అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో బీజేపీలోకి చేరడం జరిగిందన్నారు. కానీ తమను టీడీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అంజనమ్మ పై బీజేపీ కౌన్సిలర్లు అంటూ తమను తక్కువ చేసి మాట్లాడుతోందన్నారు. చాలా ప్రసంగాల్లో ఆమె తమను ఇలా మాట్లాడడం బాధాకరమన్నారు. తాము బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుంటే తమను చిన్నచూపు చూడడం, చులకనభావనతో మాట్లాడడం తగదన్నారు. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## గోనెగండ్లలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గోనెగండ్ల, జనవరి 1, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుంచి పలు రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.టీడీపీ,వైసీపీ నాయకుల గృహాలు కార్యకర్తలచే కిక్కిరిపోయాయి.తమ నాయకులు ఉన్న పట్టాణాలకు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇంటి వెళ్లి టీడీపీ కార్యకర్తలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు కార్యాలయం దగ్గరకు గోనెగండ్ల మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు, కురువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ, గాజులదిన్నె టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంటి దగ్గరకు వెళ్లి గోనెగండ్ల టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోనెగండ్ల ఎంపీపీ నసూరుద్దీన్,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు బందేనవాజ్ 2026 కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డికి కార్యకర్తలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైసీపీ నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి చే మండల వైసీపీ నాయకులు కేక్ కట్ చేయించారు. ప్రత్యేక వాహనాల్లో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంపీ బస్తీపాడు నాగరాజు అభిమానులు కర్నూలు, కోడుమూరు, లద్దగిరికి పెద్ద ఎత్తున భయలు దేరారు. అలాగే గోనెగండ్ల సీఐ చంద్రబాబుకు సిబ్బంది ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమాల్లో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో వెలుగు నిండాలి

- ఎంపీడీఓ వరలక్ష్మీ



**హోలహర్వి, జనవరి 01, ప్రభాతవార్త;**
నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగు నిండాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. నూతన సంవత్సరంలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కేకు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నతూన సంవత్సరంలో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మేలు జరగాలని కోరారు. అనంతరం కార్యాలయంలో ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కనకాద్రిపల్లెలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**కొలిమిగుండ్ల, జనవరి 1, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకా ద్రిపల్లెలో ప్రతిసంవత్సరం జనవరి 1న గ్రామోత్సవం నిర్వహించే భాగంగా గురువారం రోజు గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గ్రామ టీడీపీ నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి అయ్యప్పస్వామికి పూజచేసి గ్రామోత్సవం ప్రారంభించారు. ఈకార్య క్రమంలో గ్రామ సర్పంచ్ శివశంకర్, వి చిన్నరామిరెడ్డి, బుడ్డా ఓబులేసు, జిసి రాముడు, గోనసాని చిన్నమద్దిలేటి మరియు గ్రామంలోని అయ్యప్ప భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అని పాటలు పాడుకుంటూ ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.



# ప్రతిపౌరుడు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధిః**



ప్రతిపౌరుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడమే నిజమైన రోడ్డు భద్రత అని, ప్రజల సహకారం మరియు సమిష్టి కృషితోనే సురక్షిత రహదారులను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ అవరణలో నూతన సంవత్సర సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతమాసం-2026 ప్రారంభోత్సవ బ్యానర్‌ను జిల్లా కలెక్టర్ అవిష్కరించగా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ రోడ్డు భద్రత బ్యానర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత, ద్విచక్రవాహనదారులు మరియు పాదాచారులు ఎక్కువగా ప్రభావితం అవుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఈపరిస్థితుల్లో రోడ్డు భద్రతపై సమగ్ర దృష్టిసారించడం అత్యంత అవసరమని తెలిపారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ సాంకేతికతతో పరివర్తన అనగా అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రోడ్డు ప్రమాదాలను ముందుగానే నివారించడమని పేర్కొన్నారు. ఏ1 అధారిత కెమెరాలు స్పీడ్ మానిటరింగ్ వ్యవస్థలు, ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి చర్యల ద్వారా రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు. రోడ్డు భద్రత లక్ష్యసాధనకు పోలీస్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలు, ఏపీఎస్ఆర్టీసీ, ఎన్‌హెచ్ఏఐ తదితర అన్నిశాఖల సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసం సందర్భంగా జిల్లాస్థాయిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు కొలిచే లక్ష్యాలను నిర్దేశించుకొని జీరో ఫాలాలిటి దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప రవాణాధికారి శివారెడ్డి, ఆర్ అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# దళిత యువకులపై.. కత్తితో దాడి..!

**– యువకులకు తీవ్ర గాయాలు**
**– ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకులు**
**– పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు**

**మంత్రాలయం, జనవరి 01, ప్రభాతవార్త;**



నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బూదూరు గ్రామంలో బుధవారం రాత్రి గ్రామ దళిత యువకులపై దాడి జరిగింది. ఈ దాడిలో యువకులకు తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన రామతీర్థం విజయ్ అనే దళిత యువకుడు గ్రామంలోని బస్టాండు వద్ద ఉన్న విష్ణు చికెన్ షాపులో చికెన్ తీసుకోవడానికి వెళ్లాడు. అయితే షాపు యజమాని చాకలి నరేష్ అనే వ్యక్తి విజయ్‌ను కులం పేరుతో దూషిస్తూ నానా దుర్భాషలాడుతూ తన దగ్గర ఉన్న కత్తితో విజయ్‌పై ఒక్కసారిగా దాడి చేశాడు. అదేవిధంగా విజయ్‌ను విడిపించడానికి వెళ్లిన చక్రవర్తి, గబ్రియేలపై కూడా విచక్షణారహితంగా దాడి చేసి పారిపోయాడు. స్థానికులు గమనించి గాయాలపాలైన యువకులను మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం పోలీసులు తెలిపారు. దాడిలో గాయపడ్డ యువకులను జైభీం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జానయ్య, హనుమన్నలు పరామర్శించారు. దళిత యువకులపై దాడి ఏచసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



## మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

**పత్తికొండ, జనవరి 1, ప్రభాతవార్త:**



నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురు వారం జరిగిన ఈ కార్యక్రమంలో పందికోన గ్రామం నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతు గత ప్రభుత్వం హాయాంలో పందికొన అభివృద్ధి చేసినందుకు వారు హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైనిక విభాగంలో.. పదోన్నతి..!

**: అవుకు మండలం వాసికి అరుదైన గౌరవం**
**: సుబేదార్ మేజర్‌గా పదోన్నతి..**

**అవుకు జనవరి 1 ప్రభాతవార్త:**



అవుకు మండలంలోని మజరా గ్రామమైన మారే మడుగుల వాసి ఉల్లెమ్మ గారి జనార్దన్ రెడ్డికి కేంద్ర సైనిక విభాగంలో సుబేదార్ మేజర్ గా గురువారం పదోన్నతి లభించింది. మారేమడుగులకు చెందిన చిన్నపురెడ్డి, లక్ష్మీదేవి లకు నలుగురు సంతానం కాగా జనార్దన్ రెడ్డి రెండో సంతానం. గత 26 సంవత్సరాల క్రితం సైనిక విభాగంలో (ఆర్మీ క్లర్క్ గా )చేరి బెంగుళూరు, ధీమాపూర్, జలంధర్ మైసూర్, ఢిల్లీ, జమ్మూ, కాలింగ్ ఫాంగ్, రాజస్థాన్, శ్రీనగర్ మైసూర్ వంటి ప్రాంతాల్లో నాయక్, హవల్దార్, నాయక్ సుబేదార్, సుబేదార్ వంటి వివిధ హోదాల్లో దేశ సైనిక విభాగంలో విధులు నిర్వర్తించారు. 2010 నుండి 2014 వరకు ఎన్ఎస్జిలో (జాతీయ భద్రతా దళం) భారతదేశంలోనే ప్రత్యేకమైన దళంలో పనిచేశారు. ఈదళం హోం మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తూ దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఫోర్స్ విభాగంలో కీలకంగా పనిచేశారు. ప్రస్తుతం గుజరాత్ లో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో కేంద్రం నుండి సుబేదార్ మేజర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు కేంద్రం నుండి ఉత్తర్వులు రావడంతో జనవరి 1న ఐజి, డిఐజి, కల్నల్ స్థాయి అధికారుల చేతుల మీదుగా పదోన్నతి పొందారు. మారుమూల గ్రామవాసికి పదోన్నతి రావడంతో మిత్రులు, బంధువులు పలువురు ప్రముఖులు అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ శ్రేణులు



**మహానంది, జనవరి 1, ప్రభాతవార్తః**

నూతన సంవత్సరం సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని మహానందికి చెందిన టీడీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్‌లతో పాటు జనసేన నాయకులు మహేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను పూలమాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు.

## నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నా ఎమ్మెల్యే

**పత్తికొండ, జనవరి 1, ప్రభాతవార్త:**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం 2026 నూనత సంవత్సర వేడుకలు కోలాహాలంగా జరిగాయి. ఉదయం నుండి పత్తికొండ శాసనసభ్యులు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండడంతో నియోజకవర్గం నుండి తరలి వచ్చిన నాయకులు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోక్‌నాథ్, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కే.సాంబశివారెడ్డి ఎమ్మెల్యేను శాలువలు పూలదండలతో సన్మానించి, విద్యార్థులకు కొరకు పెన్నులు, పుస్తకాలు ఎమ్మెల్యేకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నూతన సంవత్సరంలో ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.రఘు, శేఖర్, దశరత్, శ్రీనువాసులు, రామాంజనేయులు, నాగరాజు, మల్లికార్జున, లాలప్ప, కార్యకర్తలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా.. నూతన సంవత్సర వేడుకలు





నంద్యాలలో మార్కెఫెడ్ డైరెక్టర్లు తులశిరెడ్డి ఇంటి వద్ద బారీగా కార్యకర్తలు కలిసి అయనకు శుభాకాంక్షలు తెలిపారు అలాగే జిల్లా కలెక్టఉ రాజకుమారి, యస్‌పి సునీల్‌షేరాన్‌ను పోలీసులు పెద్ద సంఖ్యలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**: అంబరాన్ని అంటిని నాయకులు గృహాలు**

**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిది :**

నంద్యాల జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయం 7గంటల నుండే అయా నాయకులు ఇళ్ల వద్ద కార్యకర్తలు బారులు తీరారు. నంద్యాల పట్టణంలో మంత్రి యన్‌యండి ఫరూక్ జిల్లా ప్రదాన కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలుపడానాకి కార్యకర్తలు ఎగబడ్డారు, అలాగే మాజీయంయల్ఓ భూమా బ్రహ్మానందరెడ్డి ఇవంటి వద్ద కూడా కోలాహలము కనిపించింది. కార్యకర్తలు అయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ యంయల్‌ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి ఇంటి వద్ద బారీ సందోహము కనిపించింది. అయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బనగానపల్లెలో మంత్రి బిసి లేక పోయిన కూడా అయన తమ్ముడు బిసి రాజారెడ్డి ని అమరనాదరెడ్డిని కలిసి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే



# ఈనూతన సంవత్సరంలో ఆళ్లగడ్డ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**
**– కిటకిటలాడిన రాజకీయ నేతల గృహాలు**
**– అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు**

**ఆళ్లగడ్డ, జనవరి 1, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహవాతావరణంలో జరిగాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల ఇళ్ళకు పెద్ద ఎత్తున అయా పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకేలు, పండ్లు, శాలువలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ స్వగృహం టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కిట కిటలాడింది. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ, యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలను అభిమానులు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరంలో అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామి కృపాకటాక్షంలతో నియోజకవర్గం అన్నిరంగాల్లో మరింత పురోగతి సాధించాలని అకాంక్షించారు. నూతన సంవత్సరం-2026 సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడ అధికారులు కేక్ కట్‌చేసి సంబరాలుచేసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడివో నూర్జహాన్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కిశోర్, పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పీ ప్రమోద్ తదితరులు సిబ్బంది సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ అధికారులకు సిబ్బంది, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మెమోంటో పుష్పగుచ్చాలు అందజేశారు. నియోజకవర్గంలో నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా పోలీస్‌యాక్టు 30 అమలు చేసి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ ప్రమోద్ తెలిపారు.

# కోడుమూరులో.. న్యూఇయ్యర్ సంబరాలు



**– అక్కడ గల.. గల ఇక్కడ వెల ... వెల**
**– ప్రతిపక్ష పార్టీ వైసీపీ శిబిరానికి క్యూకట్టిన అధికారులతో పాటు టీడీపీ శ్రేణులు**

**కోడుమూరు, జనవరి 1, ప్రభాతవార్త ః**

కోడుమూరు నియోజకవర్గంలో కొత్త సంవత్సర వేడుకలు అంబరానంటాయి. ఉదయం నుంచే ఈ వేడుకలు వాడ.. వాడలా న్యూ ఇయ్యర్ సంబరాలు అంతటా మిన్నాంటాయి. అయితే ఈ ఉత్సాహం.. అధికార కూటమి ప్రభుత్వ శిబిరాలల్లో మాత్రం ఆ .. ఉత్సాహం..ఆజోష్ మచ్చుకైనా కానరాక లేక పోయ్యాయి. ఈ జోస్ అంతా ప్రతిపక్ష పార్టీ వైసీపీ శిబిరంలో మాత్రంలో న్యూ ఇయ్యార్ వేడుకలు హడావిడితో సంబరాలు అంబరానంటాయి. రాష్ట్రమంతటా కూటమి పార్టీలకు చెందిన నేతలంతా వారి.. వారి శిబిరాలల్లో జనసందడితో న్యూఇయ్యార్ సంబరాలను ఎంతో ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. అయితే నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో మాత్రం కూటమి పార్టీల శిబిరాలు బోసి పోగా.. ఇక్కడున్న వైసీపీ వేడుకల శిబిరాలు కలకల్లాడాయి. స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జీ ఆదిమూలపు సతీష్‌లు అంతా కార్యకర్తల సమక్షంలో కొత్త సంవత్సరం వేడుకలను ఎంతో సరదాగా జరుపుకున్నారు. న్యూఇయ్యార్ వేడుకలకు ఆ పార్టీ కీలకనేతలంతా కార్యకర్తలకు అందుబాటులో ఉండడంతో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాల నుంచి వైసీపీ శ్రేణులు భారీగా తరలొచ్చి న్యూఇయ్యర్ వేడుకల శుభాకాంక్షలను నేతలతో పంచుకున్నారు. అయితే ఈ జోష్ మండల స్థాయి అధికారులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన కొంత మంది టీడీపీ శ్రేనులు కూడా వైసీపీ శిబిరంకు వచ్చి నేతలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకోవడం కొసమెరుపు. అలాగే ఇదే .. దారిలోనే కోడుమూరు ఎంపిడివో ఎ.సి రాముడు, మండల ఈవోఆర్డీ ఆర్.మంజులతో పాటు మరి కొంత మంది అధికారులంతా హాజరై వైసీపీ నేతలైన కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్‌లకు కొత్త సంవత్సర వేడుకల బొకెలను అందించి శుభాకాంక్షలను తెలుపుకున్నారు. రాష్ట్రం అంతటా కూటమి పార్టీల హవా కొనసాగుతున్నా .. ఇక్కడ మాత్రం ఆ హడావిడి ఆ పార్టీల సప్పుడు కానరాక పోవడం ఇక్కడి వారందరికీ చర్చనీయాంశంగా మారిందనే చెప్పాలి.

## నియోజక వర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిసిన మంత్రి బిసి

**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి**

నియోజక వర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని తాను అకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుభలు, మౌళిక వసుతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి తెలిపారు. గురువారము రాత్రి సింగపూరునుండి ప్రబాతవార్తతో పోన్‌లో మాట్లాడుతూ తాను అనివార్య కారణాల వల్ల నూతన సంవత్సర వేడుకలకు నియోజక వర్గ ప్రజలకు దూరముగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తాను ఎక్కడ ఉన్నా నిత్యము నియోజక వర్గ ప్రజల అభ్యునతిని కోరుకుంటాని చెప్పారు. గత ఏడాది లాగే ఈఏడాది కూడా తన నియోజక వర్గంలో పాటు రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలలో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాన్నారు

## ఆనందోత్సవాలతో నూతన సంవత్సర వేడుకలు

**: స్థానిక ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ప్రజలు**
**: వైసిపి సిపిఐ సిపిఎం కార్యాలయాల్లో వేడుకలు**



**పత్తికొండ రూరల్ డిసెంబర్ జనవరి 1 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పత్తికొండలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం నాడు ఆనందోత్సవాలతో మునిగితేలుతూ సంబరాలు చేసుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన పత్తికొండలోని టిడిపి కార్యాలయానికి నియోజకవర్గ ప్రజలు ఎత్తున చేరుకొని స్థానిక ఎమ్మెల్యే కె ఈ శ్యాం కుమార్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలం కేంద్రాల్లోని వైసిపి, సిపిఐ, సిపిఎం కార్యాలయాల్లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ కు మండలంలోని వివిధ గ్రామాల వివిధమండలంలోనివేద గ్రామాల పత్తికొండలోని ఆమె గృహానికి ప్రజలు చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరాలను వేడుకల పురస్కరించుకొని పత్తికొండ మండల కేంద్రం నకు అధిక సంఖ్యలో ప్రజలు రావడం వల్ల పండగ వాతావరణం నెలకొంది.

## పెనుగొండ పేరు.. వాసవి పెనుగొండగా.. మారడం సంతోషకరం



**కర్నూలు, హోస్పిటల్జనవరి1ప్రభాతవార్త**

ఆర్యవైశ్యుల చిరకాల కోరికను గౌరవిస్తూ పెనుగొండ పట్టణాన్ని "వాసవి పెనుగొండ"గా మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేయడం ఎంతో హర్షణీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులకు మంచి అవకాశాలు కల్పించినందుకు ప్రభుత్వం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం ఆర్యవైశ్య సమాజానికి గౌరవాన్ని పెంచేదిగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుండి రైతులకు పాస్ బుక్కులు పంపిణీ తాసిల్దార్

**పత్తికొండ రూరల్ జనవరి 1, ప్రభాతవార్త :**

పత్తికొండ మండల పరిధిలోని దేవనబండ, చిన్నహుల్తి, పెద్దహుల్తి గ్రామాల రైతులు జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు భూములకు సంబంధించిన పాస్ బుక్కులు పంపిణీ చేస్తున్నట్లు పత్తికొండ తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్ తెలిపారు. స్థానిక సచివాలయం నందు పాసుబుక్కులను అందుబాటులో పాసుబుక్కులనుఉంచుతామని , ఆఫీస్ పనివేళల్లో వచ్చి తమ పాసుబుక్కులను తీసుకెళ్లాలని రైతులను కోరారు. దేవనబండ గ్రామ రైతులకు 515 పాసుబుక్కులు, చిన్నహుల్తి పెద్దహుల్తి గ్రామ రైతులకు 870 పాసుబుక్కులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# బీజేపీలోకి చేరిన.. నెరణికి గ్రామస్తులు



**హొళగుంద, జనవరి 01, ప్రభాతవార్త;**

మండలంలోని నెరణికి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. బీజేపీ మండల కమిటీ అధ్యక్షురాలు ఈ.సుధా వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ హొళగుంద మండలంలో గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నట్లు పార్టీలో చేరిన వారు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు సింగిల్ విండో డైరెక్టర్ ఏఈఎన్ ప్రసాద్, కాశీ విశ్వనాథ్‌గౌడ్, బీజేపీ మండల జనరల్ సెక్రటరీ ఉలిగన్న, నిజగుణ శివరాజ్, నెరణికి గ్రామానికి చెందిన విజయ్, బీజేపీ పార్టీలో చేరిన వారు చాకలి రామలింగ, మహేశ్వరి, మఠం కోనప్ప, నెనకప్ప, మఠం శేఖర, రాజశేఖర్, పింజారి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.